దిక్సూచి

అగ్రికల్చరల్ ఇంజనీరింగ్


డాక్టర్ టి.సత్యనారాయణ
డీన్

రాష్ట్రంలో అగ్రికల్చరల్ ఇంజనీరింగ్‌లో బి.టెక్ డిగ్రీని అందిస్తున్న ఏకైక సంస్థ ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం. నాలుగేళ్ళ కాలపరిమితి గల బి.టెక్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్సును విశ్వవిద్యాలయం పరిధిలోని మడకశిర (అనంతపురం జిల్లా), బాపట్ల (గుంటూరు జిల్లా) కళాశాలలో నిర్వహిస్తున్నారు. ఇంటర్మీడియేట్ ఎంపీసీ విద్యార్థులకు ఎంసెట్ కన్వీనర్ వెబ్‌కౌన్సిలింగ్ ద్వారా ఈ కోర్సులో ప్రవేశం కల్పిస్తున్నారు. అగ్రికల్చర్ ఇంజనీరింగ్ బి.టెక్ డిగ్రీ గురించి ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అగ్రికల్చర్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ టీ.వీ సత్యనారాయణ వివరించారు.

బాపట్లలో అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కాలేజీలో 45 సీట్లు కన్వీనర్ కోటా ద్వారా భర్తీ చేస్తారు. వెబ్‌కౌన్సిలింగ్ ద్వారా కోర్సులో చేరాలనుకొనే విద్యార్థులు సీఏబీపీ కోడ్‌ను ఆప్షన్‌గా ఇవ్వాల్సి ఉంటుంది. అదేవిధంగా మడకశిరలోని అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కాలేజీలో 25సీట్లు ఎంసెట్ కన్వీనర్ వెబ్‌కౌన్సిలింగ్ ద్వారా భర్తీచేస్తారు. ఈ కాలేజీలో చేరాలనుకొనేవారు సీపీఎంస్ కోడ్ ఆప్షన్ ఇవ్వాల్సి ఉంటుంది.

బోధనాంశాలు

నాలుగు సంవత్సరాల అగ్రికల్చర్ ఇంజనీరింగ్‌లో వ్యవసాయ యాంత్రీకరణ, వ్యవసాయ పనిముట్లు, వ్యవసాయ పరికరాలను డిజైన్‌చేసి అభివృద్ధి చేయడంపై బోధిస్తారు. సాగునీటి యాజమాన్యం, మురుగునీటి యాజమాన్యం, సూక్ష్మ నీటి సేద్యంపై (తుంపర, బిందు సేద్యం) తర్ఫీదునిస్తారు. వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్, నిల్వ, పంట కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు,వ్యవసాయ శక్తి యాజమాన్యం తదితర అంశాలపై బోధిస్తారు.

ఉపాధి అవకాశాలు

ఈ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలకు కొదవలేదు. ఆర్థికమాంద్యంలోనూ ఈ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు అనేక ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు ఉద్యోగావకాశాలు కల్పించాయి. జాన్‌డీర్, మహేంద్ర, ఎస్కార్ట్స్, స్వరాజ్, మస్సే ఫెర్గుసన్, సోనాలిక వంటి ట్రాక్టర్లు తయారుచేసే కంపెనీలు బి.టెక్ విద్యార్థులను క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ద్వారా తీసుకుంటాయి. అలాగే బిందు, తుంపర సేద్య పరికరాలను తయారుచేసే జైన్ ఇరిగేషన్, నెటాఫెమ్, ఫినోలెక్స్, ప్లాసస్ ఇండియా లిమిటెడ్ వంటి సంస్థలు కూడా వ్యవసాయ ఇంజనీరింగ్ పట్టభద్రుల కోసం చూస్తున్నాయి. విత్తనశుద్ధి కంపెనీలైన పయినీర్ సీడ్స్, నూజివీడు సీడ్స్ తదితరాల్లోనూ ఈ గ్రాడ్యుయేట్లకు ఉద్యోగావకాశాలు మెండుగా ఉంటాయి. ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీలలోనూ ఉపాధి అవకాశాలకు కొదవలేదు. రిలయెన్స్ లైఫ్ సైన్సెస్, హెరిటేజ్ ఫుడ్స్, అమూల్ వంటి సంస్థలు కూడా ఉద్యోగావకాశాలు ఇస్తున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలైన నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధిశాఖ, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లలో కూడా ఇంజనీర్లుగా అవకాశాలు ఉన్నాయి. జాతీయ బ్యాంకులలోనూ వ్యవసాయ అధికారులుగానూ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ పూర్తిచేసిన విద్యార్థులు చేరుతున్నారు. నాబార్డ్, అగ్రికల్చరల్ ఫైనాన్స్ కార్పొరేషన్, ప్రైవేట్ బ్యాంకులైన యాక్సెస్, ఐసీఐసీఐ బ్యాంకులు కూడా ఈ విద్యార్థులను తీసుకుంటున్నాయి. కొత్తగా ఉద్యోగంలో చేరుతున్నవారికి ప్రారంభ వేతనం నెలకు పదిహేడు వేల నుంచి ముప్పయ్ వేల రూపాయల వరకు కంపెనీలు అందిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా వ్యవసాయ యాంత్రీకరణకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తోంది. ఫలితంగా రానున్న రోజుల్లో ఈ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు దేశవిదేశాల్లో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని భావించవచ్చు.

ఉన్నత విద్యావకాశాలు

అగ్రికల్చరల్ ఇంజనీరింగ్‌లో బి.టెక్ చేసిన విద్యార్థులకు ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎం.టెక్ ప్రోగ్రామ్ కూడా ఆఫర్ చేస్తుంది. బాపట్లలోని అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఈ కోర్సును అందిస్తున్నారు. ఐఐటీ ఖరగ్‌పూర్‌లోనూ ఎం.టెక్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్ ఉంది.

ఎం.టెక్ ప్రోగ్రామ్‌లో..

అగ్రికల్చర్ ఇంజనీరింగ్‌లో బి.టెక్ పూర్తిచేసిన విద్యార్థులకు ఎం.టెక్ ప్రోగ్రామ్‌లో సాయిల్ అండ్ వాటర్ ఇంజనీరింగ్, ఫార్మ్ మిషనరీ అండ్ పవర్ ఇంజనీరింగ్, ప్రాసెసింగ్ అండ్ ఫుడ్ ఇంజనీరింగ్ అనే అంశాల్లో స్పెషలైజేషన్

బీవీఎస్సీఏహెచ్

వ్యవసాయప్రధానమైన మన దేశంలో పశుసంపద కూడా ఎక్కువే. క్షీర విప్లవంతో పాడి రంగంలో మన దేశం కొత్త పుంతలు తొక్కింది. వీటికి తోడు కోళ్ళు, గొర్రెలు, మేకల పెంపకం తద్వారా ఆదాయం పొందడం మన గ్రామీణ భారతానికి తెలిసిందే. పారిశ్రామికీకరణ మాదిరిగానే పశువైద్యం, కృత్రిమ గర్భధారణ, బలమైన జాతుల అభివృద్ధికి కూడా ఇతోధిక కృషి జరిగింది. వీటిలో పశువైద్యం ప్రధానమైనది. ముఖ్యంగా ఈ రంగంలో ఆసక్తి ఆపై ఉపాధి అంటే వెటర్నరీ కోర్సులు చేయాల్సిందే.

వెటర్నరీ కోర్సులు చేస్తున్న విద్యార్థులకు ప్రస్తుతం మంచి భవిష్యత్తు ఉందని, చదువుతున్న తరుణంలోనే ఉద్యోగావకాశాలు వస్తున్నాయని తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ వీసీ డాక్టర్ ఎండీ మహ్మద్ హాఫీజ్ అంటున్నారు. సంబంధిత వివరాలు ఆయన మాటల్లోనే....

పశువైద్య విద్యకు మంచి డిమాండ్ ఉంది. ఐదు సంవత్సరాల బ్యాచిలర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ అండ్ యానిమల్ హస్బెండ్రీ (బీవీఎస్సీఏహెచ్) కోర్సును రాజేంద్రనగర్ (హైదరాబాద్), తిరుపతి (చిత్తూరు జిల్లా), గన్నవరం (కృష్ణాజిల్లా), ప్రొద్దుటూరు (కడపజిల్లా), కోరుట్ల (కరీంనగర్ జిల్లా) కళాశాలల్లో ఉంది. మొత్తం 296 సీట్లలో 30 ఎన్ఆర్ఐ, 26 వీసీఐ సీట్ల కోటా ఉంది. ఈ కోర్సులో భాగంగా పశువైద్య విద్య, పరిశోధన, విస్తరణ రంగాల్లో తర్ఫీదునిస్తారు.

ఎంసెట్ ఆధారంగా విద్యార్థుల ఎంపిక

వెటర్నరీ వర్సిటీ నిర్వహించే కోర్సుల్లో బీవీఎస్సీ అండ్ ఏహెచ్ కోర్సులో చేరడానికి ఎంసెట్ ర్యాంకులే ప్రాతిపదిక. వర్సిటీ నోటిఫికేషన్ ఇచ్చిన తరవాత ఎంసెట్ ర్యాంకర్లు ఈ కోర్సుల్లో ప్రవేశానికి ప్రత్యేకించి దరఖాస్తు చేసుకోవాలి. ప్రతిభ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తారు.

బోధనాంశాలు

వివిధ జంతువులు, వాటిని పోషించే విధానం, రోగాలు, నివారణ, చికిత్స తదితర అంశాలను కోర్సులో భాగంగా అధ్యయనం చేయాల్సి ఉంటుంది. దీంతో పాటు ఫీల్డ్ వర్క్ ఉంటుంది.

ఉద్యోగావకాశాలు

వెటర్నరీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వ పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ, పలు ప్రైవేటు కంపెనీల్లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయి.

బీవీఎస్సీ తర్వాత.. ఎంవీఎస్సీ కోర్సు చేయవచ్చు. ఈ కోర్సు చేసిన వారికి ఐసీఏఆర్ పరిశోధనా సంస్థలో టీచింగ్ విభాగాల్లో ఉద్యోగావకాశాలుంటాయి.

ఇతర వివరాలకోసం

బీవీఎస్‌సీ (వెటర్నరీ)కి సంబంధించి ఆగస్టు మొదటివారంలో కౌన్సిలింగ్ జరగొచ్చు. తిరుపతిలోని ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయంలో నేరుగా కానీ, లేదా 0877-2249220, 99897

యూనివర్సిటీ పరిధిలో ఇతర కోర్సులు

* బీఎఫ్ఎస్‌సీ (బ్యాచులర్ ఆఫ్ ఫిషరీ సైన్స్) కోర్సును నాలుగేళ్ల కాలవ్యవధితో నెల్లూరు జిల్లా ముత్తుకూరులో నిర్వహిస్తున్నారు. 25+5 ఐసీఏఆర్ కోటా సీట్లు ఉన్నాయి.
* తిరుపతి, కామారెడ్డిలో నాలుగేళ్ల కాలవ్యవధితో బీటెక్ డెయిరీ టెక్నాలజీ కోర్సు ఉంది. 50+5 ఐసీఏఆర్ కోటా సీట్లున్నాయి.
* రాజేంద్రనగర్, తిరుపతి, గన్నవరం కళాశాలల్లో ఎంవీఎస్‌సీ కోర్సుకు 91 (57 రెగ్యులర్, 18 ఐసీఏఆర్ కోటా + 15 ఇన్ సర్వీస్ నామినీస్ ఆఫ్ ఏహెచ్ కోటా) సీట్లున్నాయి.
* తిరుపతిలో రెండేళ్ల వ్యవధితో ఎంటెక్ డెయిరీ టెక్నాలజీ, ఎంటెక్ మైక్రోబయాలజీ కోర్సులకు 2+1 సీట్లు ఉన్నాయి.
* రాజేంద్రనగర్‌లో రెండేళ్ల వ్యవధితో ఎంవీఎస్సీ వెటర్నరీ (బయోటెక్నాలజీ) కోర్సుకు సంబంధించి ఒక సీటు ఉంది.
* నెల్లూరు జిల్లా ముత్తుకూరు కళాశాలలో రెండేళ్ల వ్యవధితో ఎంఎఫ్ఎస్‌సీ (ఆక్వాకల్చర్), ఫిష్ ప్రాసెసింగ్ టెక్ కోర్సుకు 3+1, ఐసీఏఆర్ కోటా 2 సీట్లు ఉన్నాయి.
* రాజేంద్రనగర్, తిరుపతి కళాశాలల్లో మూడేళ్ల కాలవ్యవధిలో పీహెచ్‌డీకి 23 సీట్లు కేటాయించారు.
* పలమనేరు, మడకశిర, వీఆర్ గూడెం, గరివిడి, కరీంనగర్, మహబూబ్‌నగర్, సిద్ది పేట, రాపూర్, రామచంద్రాపురంలో రెండేళ్ల కాలవ్యవధితో డిప్లమో ఇన్ యానిమల్ హస్బెండరీ కోర్సులున్నాయి. ఈ కళాశాలల్లో మొత్తం 185 సీట్లున్నాయి.
* డిప్లొమా ఇన్ ఫిషరీస్ కోర్సు భానుదేవర పల్లె కళాశాలలో మాత్రమే ఉంది. రెండేళ్ల కాల వ్యవధి కలగిన ఈ కోర్సుకు 30 సీట్లు ఉన్నాయి.

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం నుంచి పురస్కారాన్ని అందుకొంటున్న ఇషిత వైష్ణోయి

ఫిట్జి విద్యార్థికి 'యువ పర్యావరణవేత్త-2010' అవార్డు

ప్రతిష్టాత్మక యువ పర్యావరణవేత్త- 2010 అవార్డు తూర్పు ఢిల్లీలోని 'ఫిట్జి' కేంద్రం విద్యార్థి ఇషితా వైష్ణోయి పొందారు. భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నుంచి అవార్డుతో పాటు 10 వేల నగదు పురస్కారాన్ని అందుకొన్నారు. నేచురల్ హిస్టరీ ఆఫ్ నేషనల్ మ్యూజియం జాతీయ స్థాయిలో నిర్వహించిన క్విజ్, రాత పరీక్షలో ప్రతిభ చూపినందుకు గానూ ఆమెకు అవార్డు వరించింది. ఆ సందర్భంగా ఇషిత మాట్లాడుతూ, 'పోటీ చాలా తీవ్రంగా ఉండింది. అది మేథో యుద్ధం. అందులో విజేతగా నిల్చినందుకు ఫిట్జి అధ్యాపక బృందానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు. ఎందుకంటే నా ఐక్యూ పెంచేందుకు వారెంతో శ్రమించారు' అని చెప్పారు. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో పర్యావరణ విద్యపై నేచురల్ హిస్టరీ ఆఫ్ నేషనల్

ఓపెన్‌మ్యాట్

ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో)కి చెందిన తిరువనంతపురం రీజినల్ సెంటర్ ఓపెన్‌మ్యాట్‌కి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇగ్నో అందించే వివిధ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో చేరేందుకు దీన్ని నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా వివిధ పట్టణాల్లో ఆగస్టు 22న ఈ టెస్ట్ జరుగుతుంది. ఎంబిఏ, పీజీ డిప్లొమా ఇన్ (మేనేజ్‌మెంట్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్, మార్కెటింగ్ మేనేజ్‌మెంట్)లలో చేరవచ్చు. కనీసం 50 శాతం మార్కులతో డిగ్రీ లేదా పీజీ ఉత్తీర్ణులు ఈ కోర్సులు చేసేందుకు అర్హులు. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న దరఖాస్తుకు 550 రూపాయల డీడీ జత చేసి ఈ నెల 15లోగా దరఖాస్తులు పంపుకోవాలి.

అలీ యావర్ జంగ్...

సికిందరాబాద్‌లోని అలీ యావర్ జంగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద హియరింగ్ హ్యాండీకేప్డ్ రెండు కోర్సులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. రెండేళ్ళ కాలవ్యవధి కలిగిన డిప్లొమా ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్ (హెచ్ఐ)లో 31 సీట్లు ఉన్నాయి. ఇంటర్ ఉత్తీర్ణులు అర్హులు. ఏడాది కాలవ్యవధి కలిగిన డిప్లొమా ఇన్ హియరింగ్ లాంగ్వేజ్ అండ్ స్పీచ్‌లో 31 సీట్లు ఉన్నాయి. సైన్స్ స్ట్రీమ్‌లో ఇంటర్ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులు అర్హులు. సికిందరాబాద్‌లో చెల్లే విధంగా ద అసిస్టెంట్ డైరెక్టర్, ఎవైజెఎన్ఐహెచ్‌హెచ్, సికిందరాబాద్ పేర రూ.500 (ఎస్సీ, ఎస్టీ, వికలాంగ అభ్యర్థులైతే రూ.300)కి తీసుకున్న డిడి, అభ్యర్థన ని అలీ యావర్ జంగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద హియరింగ్ హ్యాండీకేప్డ్, మనోవికాస్‌నగర్, సికిందరాబాద్-500 009 చిరునామాకు పంపి దరఖాస్తు పొందవచ్చు. పూర్తి చేసిన దరఖాస్తులను జూలై 15 లోగా పంపుకోవాలి.వెబ్‌సైట్: www.ayjnihh.nic.in

ఎంటెక్ డబుల్ డిగ్రీ

హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఎంటెక్/ ఎమ్మెస్సీ డబుల్ డిగ్రీ ప్రోగ్రామ్ ప్రకటించింది. కింది సబ్జెక్టుల్లో ఎంటెక్ డిగ్రీని జెఎన్‌టియు(హెచ్), ఎమ్మెస్సీ డిగ్రీని స్వీడన్‌లోని బ్లెకింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అందిస్తాయి. సిగ్నల్ ప్రాసెసింగ్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, టెలికమ్యూనికేషన్‌లో ఎంటెక్ అలాగే ఎమ్మెస్సీ డిగ్రీలను అందుకోవచ్చు. ఆగస్టు 1న నిర్వహించే రాత పరీక్ష ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. పూర్తి చేసిన దరఖాస్తులను జూలై 20లోగా పంపుకోవాలి. వెబ్‌సైట్: www.jntuh.ac.in

ఎస్ఎంయు

సిక్కిం మణిపాల్ యూనివర్సిటీ దూర విద్యా విధానంలో పలు కోర్సులను అందిస్తోంది. అలైడ్ హెల్త్, ఐటి, మాస్ కమ్యూనికేషన్, బయోటెక్నాలజీ, అపారెల్ అండ్ ఫ్యాషన్ డిజైన్, హాస్పిటాలిటీ, టెలికాం టెక్నాలజీ, కామర్స్, మేనేజ్‌మెంట్, జర్నలిజం లలో పీజీ, గ్రాడ్యుయేట్, డిప్లొమా ప్రోగ్రామ్ లు ఉన్నాయి. అలాగే టోటల్ క్వాలిటీ మేనేజ్‌మెంట్, ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌లో ఎంబిఏ ప్రోగ్రామ్ ఉంది. ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ కోర్సును ఇటీవలే ఆరంభించింది. దేశ వ్యాప్తంగా 310 పట్టణాల్లోని 710 లెర్నింగ్ సెంటర్లలో ఈ కోర్సులను అందిస్తోంది. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ చూసుకోవచ్చు.
వెబ్‌సైట్: www.smude.edu

నేపాల్‌లో మెడిసిన్

నేపాల్‌లోని పోఖ్రా వద్ద ఎంబిబిఎస్‌లో ప్రవేశానికి మణిపాల్ కాలేజ్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆగస్టు నుంచి కోర్సు ఆరంభమవుతుంది. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, ఇంగ్లిష్ సబ్జెక్టులుగా కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులు అర్హులు. నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్, మారిషస్ దేశాల్లోని మెడికల్ కౌన్సిళ్ళు ఈ కోర్సుకు గుర్తింపు నిచ్చాయి. కాలిఫోర్నియా మెడికల్ బోర్డ్, న్యూయార్క్ స్టేట్ మెడికల్ బోర్డ్ అక్రిడిటేషన్ ఇచ్చాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టరీలో పేరు నమోదైంది. నాలుగున్నర సంవత్సరాల ఈ కోర్సు తొమ్మిది సెమిస్టర్లుగా ఉంటుంది. ఏడాది కాలవ్యవధి గల రొటేటింగ్ ఇంటర్న్‌షిప్ తప్పనిసరి. అయితే ఇక్కడ మెడిసిన్ చేయాలనుకునే భారతీయ విద్యార్థులు కోర్సులో చేరడానికి ముందే మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుంచి ఎలిజిబిలిటీ సర్టిఫికెట్ పొందాలి. అలాగే డిగ్రీ అనంతరం భారత దేశంలో ప్రాక్టీస్ కోసం స్క్రీనింగ్ టెస్ట్‌ను క్లియర్ చేయాల్సి ఉంటుంది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు జూలై 31లోగా దరఖాస్తు చేసుకోవాలి. వెబ్‌సైట్: www.-manipal.edu.np

---

బ్రెయిన్‌ప్లెక్స్‌లో 'చదువాట'

మెరుపు మెరిస్తే, వాన కురిస్తే
ఆకసాన హరివిల్లు విరిస్తే
అది తమకే అని ఆనందించే పిల్లలు..

వారు పొద్దున్నే లేవాలి. బాత్‌రూమ్‌కు వెళ్లాలి. బ్రష్ చేసుకోవాలి. కళ్లు నులుముకొంటూనే టిఫెన్ చేయాలి. బద్దకంగా స్నానం చేయాలి. మమ్మీవో డాడీవో అరుపులు వినాలి. ఆనక గుడ్డలేసుకోవాలి. బూట్లు తొడుక్కోవాలి. బండెడు పుస్తకాల సంచీ వీపున తగిలించుకోవాలి. అప్పుడు- వారు రాత్రి బడలిక తీరకుండా యుద్ధానికి తరలుతున్న సైనికుల్లా ఉంటారు. ఇప్పుడిక్కడ ఇల్లు బాల్యానికి బందీఖానాగా మారింది!

బడికి చేరాడా?! మారే పీరియడ్ పీరియడ్‌కు మానసికంగా సన్నద్ధం కావాలి. నోట్సు చూపించాలి. హోమ్‌వర్క్ నీట్‌గా ఉండాలి. పక్కోడితో.. ఎదురోడితో.. ఆ మాట కొస్తే పోయినేడు చదివినోడితో పోలికలు.. తిట్లు.. అవమానాలు..

ఇప్పుడు బడి కూడా బాల్యానికి మరో బందీఖానగా మారింది!!

బడి వదిలినా వీపును వదలని సంచీ. సాయంత్రం ట్యూషన్‌లు. అక్కడా అంతా మామూలే. అలసిసొలసి జైలులాంటి ఇంటికి వచ్చి.. తిరిగి రేపటి యుద్ధానికి సిద్ధమౌతూ.. రాత్రితో పాటు కరిగిపోతూ..

అటు చూస్తే.. ఇటు చూస్తే.. ఎటు చూసినా బాల్యం బందీగా కన్పిస్తున్న వర్తమాన విషాద చిత్రం.. ఈ మూసను బద్దలు చేయాలి. అందుకు ఎవరో ఒకరు నడుం బిగించాలి. ఎవరో ఒకరు..ఒకరు.. ప్రారంభించాలి. మరొకరు తోడవ్వాలి. అదిగో.. వారు!..

వారే విక్రం.. సీత!

ఈ తరం ప్రతినిధులు వారు. మూసలు బద్దలు కొట్టే సత్తా ఉన్న వారు. వారేం చేస్తున్నారు? ఎలాంటి హింసలు లేని బాల్యాన్ని ప్రోత్సహించాలని తాపత్రయపడుతున్నారు. తిట్లు.. దండనలు లేకుండా బాల్యానికి వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందించేందుకు ఒక యజ్ఞం ప్రారంభించారు. దానిపేరు ''ది బ్రెయిన్‌ప్లెక్స్''. అది విక్రం మేథో పుత్రిక! అక్కడ బాల్యానికి ఆటల్లాంటి చదువులుంటాయి. తమకు అవసరమని భావిస్తే- పిల్లలు చేతులెత్తుతారు. ఆ వెంటనే టీచర్లు పరిగెత్తుకొస్తారు. 'నాకిది అర్థం కాలే..' అని జబర్దస్తీగా వారు అడిగితే- ఓపిగ్గా టీచర్లు విడమరుస్తారు. ఓహ్! అది వారికి ఎంత ఆనందాన్ని.. గర్వాన్ని కలిగిస్తుందో!? నిజానికి పిల్లలకు కావల్సింది అదే!

ఏమిటీ బ్రెయిన్‌ప్లెక్స్?

ఎడ్యుకేషన్+ ఎంటర్‌టైన్‌మెంట్= 'ఎడ్యుటైన్‌మెంట్'! ఇది విక్రం సూత్రం! కాలం చెల్లిన బోధనా పద్ధతుల స్థానే ఒత్తిడి లేని అభ్యాసం. బాలల్లోని నిబిడీకృత శక్తులను నిజంగా వెలికితీసే విధానమది. స్వేచ్ఛా వాతావరణంలో బాలలు ఆటలాడుతూ సముపార్జించే విజ్ఞానానికి అదే తొలి దారి.

ఎందుకు?

బండ చదువుడు.. బట్టీపట్టడాలకు ఇక చెల్లు. ఇక్కడంతా ఇంటరాక్టివ్ లర్నింగ్, ఎడ్యుకేషనల్ సాఫ్ట్‌వేర్‌లకే పెద్ద పీట. సంతోషంగా చదివే పిల్లవాడు వాడు మాత్రమే సమర్థంగా నేర్చుకొంటారన్నది వారి నమ్మకం. అందుకే- ప్రతిభ చూపిన వారికి పురస్కారాలుంటాయి. జీవితాంతం అధ్యయనాన్ని ఇష్టంగా కొనసాగించేందుకు బలమైన పునాదులను బాల్యంలోనే 'బ్రెయిన్‌ప్లెక్స్' నిర్మిస్తుంది.

ఎలా?

అనేక పరిశోధనల అనంతరం స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ అభివృద్ధి పరిచిన ఎడ్యుకేషన్ సాఫ్ట్‌వేర్‌ను అక్కడ ఉపయోగిస్తారు. దానికి అంతర్జాతీయంగా ఎంతో పేరు ప్రఖ్యాతులున్నాయి. అందులో మొత్తం భావనలను బోధించేలా పాఠాలను రూపొందిస్తారు. దాంతో బాలలు సమాచారాన్ని గుర్తుంచుకొనేందుకు ఎక్కువగా కష్టపడాల్సిన పని ఉండదు. అక్కడ ఉన్న సాఫ్ట్‌వేర్ మూడువేల గంటల బోధనకు ఉపయోగపడుతుందంటేనే దాని సత్తా ఏంటో అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు; ప్రతి విద్యార్థి పాఠాల ద్వారా ఏం నేర్చుకొన్నాడు? ఎంత నేర్చుకొన్నాడన్న విషయాలను ఎప్పటికప్పుడు మదింపు చేసే సౌలభ్యం ఉంది. నిజానికి విద్యార్థులు తల్లిదండ్రుల కోసమో, టీచర్ల కోసమో, పరీక్షల కోసమో కాకుండా తమకు తాము నేర్చుకొనేలా ప్రోత్సహించే వాతావరణం వారి చుట్టూ ఉండాలి. అది బ్రెయిన్‌ప్లెక్స్‌లో పుష్కలం.

ఏం నేర్పుతారు?

అక్కడ అయిదు నుంచి 13 సంవత్సరాల మధ్య నుండే బాలలకు ప్రవేశం ఉంటుంది. వారికి మేథ్స్, ఇంగ్లిష్, లాంగ్వేజ్ ఆర్ట్స్, సైన్స్, రైటింగ్‌లలో ప్రావీణ్యం పెరిగేలా చూస్తారు. ఆయా విద్యార్థులు చదివే పాఠశాల.. అక్కడి సిలబస్.. తరగతి దృష్టిలో పెట్టుకొని ఒక్కో విద్యార్థికి అవసరమైన రీతిలో కోర్సును ప్రత్యేకంగా డిజైన్ చేస్తారు. ఇక వారికి తరగతిలో ఎదురుండదు. బ్రెయిన్‌ప్లెక్స్ ప్రతి రోజూ స్కూల్ ముగియగానే ప్రారంభమవుతుంది. వారాంతాల్లో రోజంతా ఉంటుంది. ప్రతి విద్యార్థి ఇష్టమొచ్చినట్లు వారంలో నాలుగు గంటల సమయం వినియోగించుకోవచ్చు. మిగతా సమయం ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్..

అందుకు.. ఓ అయిదు కారణాలు

తమ పిల్లలను 'బ్రెయిన్‌ప్లెక్స్'కే పంపాలనేందుకు ఓ అయిదు కారణాలను చూపించవచ్చు.

1. పిల్లలు ఆనందంగా నేర్చుకొనేందుకు అనువైన వాతావరణం ఉంటుందక్కడ.
2. పిల్లలు సొంతంగా నేర్చుకొనేందుకు ప్రోత్సాహం ఉంటుంది.
3. ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలందుకున్న స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ (అమెరికా). అభివృద్ధి చేసిన సాఫ్ట్‌వేర్ లభ్యమవుతుంది.
4. ఏ విద్యార్థికా విద్యార్థి అవసరాల మేరకు ప్రత్యేకంగా రూపొందించే పాఠాలు.
5. ఫండమెంటల్స్, మొత్తంగా మంచి అకడమిక్ పర్ఫార్మెన్స్‌తో పాటు విద్యార్థి ఐక్యూ పెరుగుతుందన్న

విక్రం

బ్రెయిన్‌ప్లెక్స్ రూపకర్త అరుమిల్లి విక్రం అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం చేశారు. ఆయన 2007లో బీఏ, 2008లో ఎంఎస్ పట్టాలను అక్కడే పొందారు.

'ప్రపంచంలో బాలల సంఖ్య అధికంగా ఉన్న దేశాల్లో భారత్ ఒకటి. వారి అభివృద్ధి ద్వారా దేశ పురోభివృద్ధికి మార్గం సుగమం అవుతుంది' అన్నది ఆయన నమ్మకం. దేశంలో ప్రస్తుతం కాలం చెల్లిన బోధనా విధానాల ద్వారా కలిగే అలసట నుంచి బాలలను విముక్తం చేయాలంటే వారికి నూతన విధానాల్లో బోధన అవసరమన్నది ఆయన ధృఢ విశ్వాసం. వాటిని బ్రెయిన్‌ప్లెక్స్ ద్వారా నెరవేర్చేకోవాలని చూస్తున్నారు.

సీత

విక్రంతో పాటు 'బ్రెయిన్‌ప్లెక్స్' నిర్వహణలో భాగం పంచుకొంటున్న పళ్లచోళ్ల సీత హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, సీబీఐటీలో విద్యాభ్యాసం చేశారు. అత్యంత పిన్న వయస్సులోనే 'స్కూల్ ఆఫ్ లీడర్‌షిప్'లో ప్రవేశించారు. విద్యార్థులు, వృత్తి నిపుణుల్లో నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్, ఆర్గనైజేషన్ స్కిల్స్‌ను పెంపొందించే దిశలో ఏర్పాటు చేసిన 'వరల్డ్‌వ్యూ ఎడ్యుకేషన్ సర్వీసెస్' స్థాపకుల్లో ఒకరు.

చిరునామా

'బ్రెయిన్‌ప్లెక్స్' ప్లాట్ నం.8, సర్వే నం. 6, బొటానికల్ గార్డెన్ ఎదురుగా,
కొండాపూర్, హైదరాబాద్-500084.
ఫోన్: 9000080570.
ఈ-మెయిల్: info@brainplex.in.
వెబ్‌సైట్:www.brainplex.in

క్రాస్‌రోడ్స్

ఏం చేయాలి?

❍ మా అబ్బాయి పదో తరగతి చదువు తున్నాడు. మా ఇంట్లో ఇంటర్నెట్ ఉంది. వాడు రాత్రిళ్లు పిచ్చిసైట్లు చూస్తున్నాడని అనుమానంగా ఉంది. మేమేం చేయాలో తెలియడంలేదు. మీ సలహా ఏంటి?

– శశాంక్, హైదరాబాద్

✎ ముందుగా ఇంటర్నెట్ అవసరం మీ ఇంట్లో ఉందా? అనేది ఆలోచించండి. మీకు అంత అవసరం లేకపోతే తీసెయ్యండి. దానికి మీవాడు 'నేను గేమ్స్ మాత్రమే ఆడుతున్నాను అది కావాలి' అనవచ్చు. దానికి గేమ్స్ సి.డి.లు కొనివ్వండి.

ఎప్పుడూ ఏదో చెబుతుంటారు

❍ మా అమ్మాయి డిగ్రీ చదువుతోంది. మావారు క్రమశిక్షణ పేరుతో కొంచెం సీరియస్‌గా ఉంటూ అమ్మాయికి ఎప్పుడూ ఏదో చెబుతుంటారు. మా అమ్మాయి మంచిదే. ఏ తప్పు చేయదని నాకు తెలుసు, కానీ ఆయనకు చెప్పే ధైర్యం నాకూ లేదు. ఇది ఇలాగే కొనసాగితే మా అమ్మాయి ఏదైనా తప్పు చేయవచ్చు లేదా ఏ అఘాయిత్యమో చేయవచ్చు. నేను ఏం చేయాలో తోచడం లేదు. ఆయనంటే నాక్కూడా భయమే. నన్నేం చేయమంటారు?

– ఓ సోదరి, రాజమండ్రి

✎ ఇది ఈ కాలం తల్లిదండ్రులకు తప్పడంలేదు. మీవారు బహుశా ఒక క్రమశిక్షణ గల కుటుంబం నుంచి వచ్చినవారై ఉండవచ్చు. ఆడపిల్లల పెంపకంలో అతి జాగ్రత్తతో, భయంతో, అమ్మాయిని ఎవరైనా తప్పుదోవలో నడిపిస్తారనే ఆందోళనతో పదే పదే వార్నింగ్‌లు ఇవ్వవచ్చు. అంతమాత్రాన అమ్మాయి అపార్థం చేసుకుని తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదు. ఇలాంటి సందర్భంలో మీరు అమ్మాయికి, తండ్రికి మధ్య చక్కని రాయబారం చేస్తుండాలి. 'మీ నాన్నగారు దుర్మార్గుడు కాదు, నీ మంచి కోసమే అలా అంటారు. వాళ్లింట్లో చిన్నప్పుడు వాళ్ల అక్కా చెల్లెళ్లు నీలా చదువుకోలేదు. వయసు రాగానే పెళ్లి చేసి ఓ అయ్య చేతిలో పెట్టే ఆచారం వాళ్లది' కాబట్టి నువ్వు నొచ్చుకోకు అని చెప్పాల్సిన బాధ్యత మీపై ఉంది. వయస్సులోకి వచ్చిన పిల్లలతో స్నేహితుల్లా మెదలాల్సిన అవసరాన్ని మీవారికి కూడా సున్నితంగా చెప్పే ప్రయత్నం చేయండి.


డాక్టర్ బి.వి.పట్టాభిరామ్
M.A., Ph.D
www.pattabhiram.com

చిరునామా: క్రాస్‌రోడ్స్, కేరాఫ్ ఎడ్యుకేషన్ డెస్క్, ఆంధ్రజ్యోతి, ప్లాట్ నెం.76, రోడ్‌నెం.70, అశ్వినీ ఎన్‌క్లేవ్, హుడాహైట్స్, జర్నలిస్ట్ కాలనీ, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33